PR. No. 739 Dt: 26th January, 2022

# RAILWAY CONSTITUTES HIGH POWER COMMITTEE TO LOOK INTO CONCERNS OF CANDIDATES OVER NTPC CBT-1 RESULT

## CANDIDATES MAY SUBMIT THEIR GRIEVANCES TO COMMITTEE TILL 16TH FEBRUARY, 2022

A high power committee has been formed to look into the concerns and doubts raised by candidates in regard to the results of 1st Stage Computer Based Test (CBT ) of Centralized Employment Notification CEN 01/2019 of Non Technical Popular categories (NTPC) issued by Railway Recruitment Boards (RRBs) on 14-15 th January 2022.

The Committee will go into following issues raised by candidates and give recommendations

1. Results of 1st Stage CBT of CEN 01/2019 (NTPC) and methodology used for shortlisting candidates for 2nd Stage CBT without affecting existing shortlisted candidates

2. Introduction of 2nd Stage CBT in CEN RRC 01/2019

The candidates can lodge their concerns and suggestions to the committee at following email id:

rrbcommittee@railnet.gov.in

All Chairpersons of RRBs have also been directed to receive the grievances of candidates through their existing channels, compile these grievances and send the same to Committee.

Candidates are given three weeks time upto 16.02.2022 to submit their concerns and committee after examining these concerns will submit their recommendations by 04.03.2022.

In view of above the 2nd Stage CBT of CEN 01/2019 (NTPC) beginning w.e.f. 15th February 2022 and 1st Stage CBT of CEN RRC 01/2019 beginning w.e.f. 23rd February stands postponed.

Ch.Rakesh
Chief Public Relations Officer
South Central Railway, Secunderabad

పి.ఆర్.నెం. 739

తేది 26 జనవరి, 2022

# ఎన్‌టిపిసి సిబిటి-1 ఫలితాలపై అభ్యర్థుల సందేహాల పరిశీలనకు అత్యున్నత కమిటీని ఏర్పాటు చేసిన రైల్వే

**అభ్యర్థులు వారి ఫిర్యాదులను కమిటీకి 16 ఫిబ్రవరి 2022 తేదీలోగా తెలియజేయవచ్చు**

రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు (ఆర్‌ఆర్‌బీలు) నాన్ టెక్నికల్ పాపులర్ కేటగిరీ (ఎన్‌టిపిసి)కి సంబంధించి సెంట్రలైజ్డ్ ఎంప్లాయిమెంట్ నోటిఫికేషన్ సిఈఎన్ 01/2019 యొక్క 1వ దశ కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సిబిటి) ఫలితాలకు సంబంధించి 2022 జనవరి 14-15 తేదీలలో విడుదల చేసిన ఫలితాలపై అభ్యర్థుల ఆరోపణలు మరియు సందేహాలను పరిశీలించేందుకు ఒక అత్యున్నత కమిటీని రైల్వే ఏర్పాటు చేసింది.

ఈ కమిటీ దిగువ తెలిపిన విధంగా అభ్యర్థులు వ్యక్తం చేసిన సందేహాలను పరిశీలించి మరియు తగిన సూచనలు ఇస్తుంది.

1. ఇప్పటికే ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాపై ప్రభావితం పడకుండా సిఈఎన్ 01/2019 (ఎన్‌టిపిసి) యొక్క 1వ దశ సిబిటి ఫలితాలు మరియు 2వ దశ సిబిటి కోసం అభ్యర్థుల ఎంపికకు ఉపయోగించిన విధాన పద్ధతిని పరిశీలిస్తుంది.

2. సిఈఎన్ ఆర్‌ఆర్‌సి 01/2019లో 2వ దశ సిబిటి ప్రవేశపెట్టడానికి సంబంధించిన విషయం.

అభ్యర్థులు తమ సందేహాలను మరియు సూచనలను కమిటీకి దిగువ తెలిపిన ఈ మెయిల్ ద్వారా తెలియజేయవచ్చును.

rrbcommittee@railnet.gov.in

ప్రస్తుతం ఉన్న విధానాల ద్వారా అభ్యర్థుల ఫిర్యాదులను స్వీకరించాలని మరియు వాటిని ఈ కమిటీకి పంపాలని అన్ని ఆర్‌ఆర్‌బీల చైర్మన్లకు ఆదేశాలు జారీచేయబడ్డాయి.

అభ్యర్థులు తమ సందేహాలను కమిటీ వారికి తెలియజేసేందుకు 16.02.2022 వరకు మూడు వారాల సమయం ఇవ్వబడుతుంది మరియు ఆ సందేహాలను పరిశీలించి వారి సిఫార్సులను కమిటీ 04.03.2022 తేదీలోగా అందజేస్తుంది.

పై వాటి దృష్ట్యా 15 ఫిబ్రవరి 2022 నుండి ప్రారంభంకానున్న సిఈఎన్ 01/2019 యొక్క 2వ దశ సిబిటి మరియు 23 ఫిబ్రవరి నుండి ప్రారంభంకానున్న సిఈఎన్ ఆర్‌ఆర్‌సి 01/2019 యొక్క 1వ దశ సిబిటి పరీక్షలు వాయిదా వేయబడినాయి.

సిహెచ్. రాకేష్
ముఖ్య ప్రజాసంబంధాల అధికారి,
దక్షిణ మధ్య రైల్వే